| Date | Media outlet | Headline | Edition | AVE |
|---|---|---|---|---|
| Oct 28 | Sakshi | JSPL Foundation launches Rashtriya Swayamsiddh Samman | Hyderabad | 17280 |

# జిందాల్ సీఎస్ఆర్ అవార్డులకు ఆహ్వానం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ (జేఎస్పీఎల్) సామాజిక సేవా కార్యక్రమాల్లో అత్యున్నత కృషి చేసినవారికి అవార్డులను ఇవ్వనుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, కళలను పరిరక్షించడానికి కృషి చేస్తున్న వారిని గుర్తించడానికి రాష్ట్రీయ స్వయం సిద్ధి సమ్మాన్ పేరిట ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జేఎస్పీఎల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ తివారి మంగళవారం మీడియా సమావేశంలో తెలిపారు. మహిళా సాధికారత, స్టార్టప్, విద్య, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, సామాజిక సేవ, కళలు, జీవనోపాధి, వృత్తి నైపుణ్యం, ఆరోగ్యం, నూతన ఆవిష్కరణలు, పర్యావరణం అనే విభాగాల్లో వ్యక్తిగత, సంస్థలకు మొత్తం 20 అవార్డులను అందచేయనున్నట్లు తెలిపారు. అవార్డుకు ఎంపికైన వారికి జనవరి 14, 2016న న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో లక్ష రూపాయల నగదుతో సత్కరించనున్నట్లు ఈ అవార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ నవంబర్ 10. జేఎస్పీఎల్ ఫౌండేషన్ డాట్ కో డాట్ ఇన్ అనే వెబ్‌సైట్‌లోకి వెళ్ళి ఈ అవార్డులకు దరఖాస్తు చేసుకోవడం లేదా నామినేట్ చేయవచ్చన్నారు. గతేడాది సీఎస్ఆర్ కార్యక్రమాల కింద రూ. 83 కోట్లు వ్యయం చేశామని, ఈ ఏడాది కూడా అదే విధంగా ఖర్చు చేసే అవకాశం ఉందన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద ఇప్పటి వరకు 500 మరుగుదొడ్లను నిర్మించినట్లు తెలిపారు.